ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

# సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

**Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.**

**A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 67-71**

## "రాతి చెయ్యి- దీర్ఘ కవిత" సమాలోచన

**డా. నాగరాజు గొడవర్తి,**

**తెలుగు శాఖ అధ్యక్షులు,కేబీఎన్ కళాశాల విజయవాడ - 1**

**స్థూల అంశాలు:** దీర్ఘ కవిత ప్రక్రియ అనగానే మొదటగా నగ్నముని గారి కొయ్యగుర్రం గుర్తుకు వస్తుంది. ఆ తరువాత తెలుగులో అనేక దీర్ఘ కవితలు వచ్చాయి. మగ్గం బ్రతుకు, ఎల్లవ్వ లాంటి దీర్ఘ కవితలు ఎంతో ప్రాచుర్యం. ఆ వరవడిలో వచ్చినదే మందరపు హైమావతి గారి రాతి చెయ్యి. ఈ దీర్ఘ కవిత కవి ఒక రోజు బండి మీద వెళుతుంటే కింద పడి చెయ్యి విరిగి ఆ సందర్భంగా 42 రోజుల నరకం జీవితంలో నుండి వచ్చిన చిన్న కవిత నుండి దీర్ఘ కవితగా వచ్చిన అక్షరాల జలపాతం ఈ రాతి చెయ్యి గాయం మాట్లాడిన వేళ అక్షరం జలపాతం అయినవేళ వీరి దీర్ఘ కవితలో చూడవచ్చు.

**కీలకాంశాలు:** తెలుగులో దీర్ఘ కవితలు, దీర్ఘ కవితల లక్షణాలు, రాతి చెయ్యి దీర్ఘ కవిత విశ్లేషణ.

**కవి జీవన రేఖలు:** పేరు-మందరపు హైమావతి, తల్లిదండ్రులు-మందరపు దుర్గాంబ, మందరపు కాసులు, చదువు-భాషా ప్రవీణ, రచనలు సూర్యుడు తప్పిపోయాడు -కవితా సంపుటి నిషిద్ధాక్షరి -కవితా సంపుటి నీలి గోరింట- కవితా సంపుటి వాన చినుకులు -కాలమ్ విశాలాంధ్ర.

**కవితలు ప్రచురించిన సంకలనాలు:** ముద్ర, అమ్మ, వెంటాడే కలాలు, కవితా ఓ కవితా, నీలి మేఘాలు, కవితా వార్షిక (వరంగల్) కవిత 2005, జనకవనం, అనేక ఈ దశాబ్ది కవిత, కవితా శతాబ్ది, ఇండియన్ లిటరేచర్, చంద్రభాగ, మొదలైనవి.

**అనువాదం:** సంతకాలు చేద్దాం రండి కవిత భారతీయ భాషలన్నింటిలో అనువదింపబడింది. నిషిద్ధాక్షరి కవితా సంపుటి హిందీలో, కన్నడలో అనువదించబడింది.

**అవార్డులు:**

1. కృష్ణశాస్త్రి అవార్డు
2. ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు
3. నారాయణరెడ్డి అవార్డు
4. ఫీవర్స్ ఫ్రంట్ అవార్డు
5. శ్రీ శ్రీ పురస్కారం
6. నాగభైరవ పురస్కారం
7. సహృదయ సాహితీ పురస్కారం
8. పి వి సాహిత్య పీఠం పురస్కారం

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 67-71

**సిలబస్:** యోగి వేమన యూనివర్సిటీ (కడప) ఎం.ఏ. విద్యార్థులకు నిషిద్ధాక్షరి కొంతకాలం సిలబస్ గా ఉంది. 'వాయిదా' కవి గారి భార్య ఆంగ్ల అనువాదాలు కుప్పం యూనివర్సిటీలో ఎం.ఏ. విద్యార్థులకు సిలబస్ గా పెట్టారు.

**పరిశోధన:** బొమ్మూరు, తిరుపతి యూనివర్సిటీ విద్యార్థులు నిషిద్ధాక్షరి పై ఎం.ఫిల్ చేశారు.

**దీర్ఘ కవితలు ఆవిర్భావం, వికాసం:** ఏ కాలంలో అయినా, ఏ దేశంలో అయినా, ఏ ప్రక్రియా నిల్వనీరు లాగా ఉండదు. మార్పులు చెందటం సహజం. అది అనివార్యం కూడా. వచన కవిత్వం కూడా కాలానుగుణంగా ప్రక్రియా పరమైన మార్పులకు లోనైంది. అలాగే వచన కవిత అవసరాన్ని బట్టి అంతకంతకూ విస్తరించి పదుల సంఖ్యలో ఉండే పంక్తులు వందల సంఖ్యలోకి పెరిగిపోయాయి. ఇలా సుదీర్ఘంగా పెరిగిన వచన కవితే ఈనాడు "దీర్ఘ కవిత" అనే ప్రక్రియగా స్థిరపడింది. కవి ఎంచుకున్న కవిత్వాంశం చిన్నదైనా పెద్దదైనా అది దీర్ఘ కవితగా మారడానికి ప్రధాన కారణం కవిలోని కవితా ఆవేశం,

**దీర్ఘ కవితలు నిర్వచనాలు:** "అ లితత్వ గౌరవంతో భాసించేది దీర్ఘ కవిత". "దీర్ఘ కవిత అన్నది విరోధ భావాల పదబంధం". ఈ నిర్వచనాలను బట్టి దీర్ఘ కవిత ఏర్పడటానికి ప్రధానంగా రెండు అంశాలు కారణమవుతున్నాయి అవి.

1. వస్తు విస్తృతి
2. కవితలోని తపన

**దీర్ఘ కవితలు లక్షణాలు:**

దీర్ఘ కవితలు రాసిన కవులందరూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో అంగీకరించిన అనుసరించిన ఐదు లక్షణాలను గురించి తెలుసుకుందాం

1. వచనత్వం
2. ఒకే వస్తూ ఉండడం
3. సుదీర్ఘత
4. ప్రవాహ గుణం
5. భాషా సారళ్యం

**రాతి చెయ్యి-సమాలోచన:** దీర్ఘ కవిత ప్రక్రియ అనగానే మొదటగా నగ్నముని గారి కొయ్యగుర్రం గుర్తుకు వస్తుంది. ఆ తరువాత తెలుగులో అనేక దీర్ఘ కవితలు వచ్చాయి. మగ్గం బ్రతుకు, ఎల్లవ్వ లాంటి దీర్ఘ కవితలు ఎంతో ప్రాచుర్యం. ఆ వరవడిలో వచ్చినదే మందరపు హైమావతి గారి రాతి చెయ్యి.ఈ దీర్ఘ కవిత కవి ఒక రోజు బండి మీద వెళుతుంటే కింద పడి చెయ్యి విరిగి ఆ సందర్భంగా 42 రోజుల నరకం జీవితంలో నుండి వచ్చిన చిన్న కవిత నుండి దీర్ఘ కవితగా వచ్చిన అక్షరాల జలపాతం ఈరాతి చెయ్యి ... గాయం మాట్లాడిన వేళ అక్షరం జలపాతం అయినవేళ. వీరి దీర్ఘ కవితలో కొన్ని కవితలు పరిశీలిద్దాం.

"వేల కత్తులతో
ఒకసారి పొడిచినట్లు
లక్ష సూదులతో

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 67-71

ఒక్క మాటే గుచ్చినట్టు
తుమ్మ ముళ్ళ కంపపై
బోర్లా పడ్డట్లు
జీవితమే నరకము
నరకమే జీవితము"

అనుకోని సంఘటన జరిగినప్పుడు భరించరాని బాధలు వెంటబడినప్పుడు పై వాక్యాలు జాలు వాలువారుతాయి. అలా జాలువారి తన బాధను ఆవేదనను తన మనసులోని కవితా పదబంధాలను అక్షరీకృతంగా మలిచారు.

"అవయవాలన్నీ సమావేశమై
ఏది గొప్ప అని చర్చించాయట
కాళ్లు చేతులు గుండె
కన్ను చెవి ముక్కు
ఎక్కడ ఏకొంచెం నొప్పి తగిలినా
సహనం చెలియలి కట్ట దాటుతాం
పొరపాటున సూది గుచ్చుకుంటేనే
అమ్మో అని ఆక్రోశిస్తాము
ఎడమ చెయ్యి అని ఈసడిస్తాము కానీ
చిటికెన వేలి గోటికి తగిలిన దెబ్బనా
గోరుచుట్టు మీద రోకటి పోటే"

ఇక్కడ బాధలో అన్ని అవయవాలను భరించలేని శరీరం మనస్సు అన్న విషయాన్ని తెలియజేసే విధంగా వివరించడం జరిగింది. అంతేకాదు శరీర భాగాలలోని అసమానతలు కూడా మనం పెట్టుకున్న, బాధ మాత్రం మొత్తానికి అనే విధంగా వివరించడం జరిగింది.

"నిదురమ్మ కరుణ లేక నన్ను మాత్రం
నొప్పి పురుగు
లోలోపల తొలిచేస్తుంటే
కనురెప్పల పడని కాళరాత్రి
పీడకలల భూతాలు
మోయలేని చేయి బరువు"

బాధ ఏంటో బరిస్తే తెలుస్తుంది. భయంకరమైన ఆలోచనలతో దినం ఒక యుగంగా గడిచే కాలంతో ప్రయాణం. తన శరీరమే తనకు బరువైన వేళ... నిద్రలేని రాత్రులు ఎలా ఉంటాయో, నొప్పి పురుగు ఎలా బాధిస్తుందో, అప్పుడు ఆ రాత్రులు కాళరాత్రులుగా ఎలా మారతాయో బాధాతప్తంగా వివరించడం ఉంది.

"ఒక్కసారి దండయాత్ర చేసినపుడు
ఒడిపోయి చేతులెత్తేసినప్పుడు
ఒంటరి పిట్టనై పోయినప్పుడు
పుస్తకాలే నేస్తాలు"

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
**సాహిత్య తరంగిణి**
**(తెలుగు పరిశోధన పత్రిక)**
**Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.**
**A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 67-71**

మనుషులకంటే పుస్తకాలకు దగ్గరగా తన ఆలోచనలకు అక్షర రూపంగా... బాధలో జీవితంలో ఉండే ఒంటరితనం, జీవితం పై విశ్వాసం సన్నగిల్లటం, కొత్త ఆలోచనలతో, కొత్త భావాలు గుర్తుకు రావటం వంటి విషయాలను చెప్పడం జరిగింది.

"గాయాల మయమైన కాయం
కవిత్వ జలపాతంలో తడిసి
ఆ మాధుర్య ధారలలో
మునిగితే చాలుగదా
ఈ ప్రపంచం ఏమైపోతేనేమి!"

తన బాధ నయమై బాధ తొలగిపోతే తాను పొందే ఆనందం ఎల్లలు లేనిది. అప్పుడు ప్రపంచం కన్నా తన ఆనందం గొప్పదని అలాంటి జీవితం తనకు కావాలని తన భావన.

"భుజం మీద ఆసరాగా నిలిచిన చేతులు
వెన్ను నిమిరిన ఆప్తులు
దేశాల మధ్య దూరం తిరిగినా
మనుషుల మధ్య గోడలు ఎత్తులు పెరిగాయని
మలినం కానీ మనిషులే లేరని"

ఈ విధంగా ఆప్తుల ఆసర మనుషుల మధ్య అంతరాలు మనుష్యుల స్వభావాలు ఈ విధంగా కవి అనేక కోణాల్లో తన అంతరంగాన్ని ఈ దీర్ఘ కవిత రాతి చెయ్యి ద్వారా గాయం మాట్లాడిన వేళ కలం అక్షరంగా జాలువారిన వేళగా వచ్చింది.

**ముగింపు:** ఈ విధంగా రాతి చెయ్యి దీర్ఘ కవిత ద్వారా కవితా లక్షణాలను సార్ధకత చేస్తూ ఒకే అంశంపై వచనత్వంతో,చాలా సుదీర్ఘంగా, జలపాతం వంటి ప్రవాహ గుణంతో, భాషా సారళ్యంతో చక్కగా రాయటం

**ఆధార గ్రంథాలు:**

రాతి చెయ్యి దీర్ఘ కవిత - మందరపు హైమావతి
సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు - జి.వి. సుబ్రహ్మణ్యం
తెలుగు సాహితీ విమర్శ సిద్ధాంతాలు - ఆచార్య వెలమల సిమ్మన్న
తెలుగు సాహిత్య చరిత్ర - డాక్టర్ ముదిగొండ సుజాత రెడ్డి

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 67-71